చైతన్యం ! ఐక్యత !! రాజ్యాధికారం !!


జ్యోతిరావు పూలే


సాహుమహారాజ్


నారాయణగురు

జెండా గుర్తు


పెరియార్


డా॥ బి.ఆర్. అంబేడ్కర్


కాన్షీరాం

# మోసం చేసే పార్టీల నుండి బయటకు రండి

మిత్రులారా!

**అవకాశవాద - అవినీతి పార్టీలను ఓడించండి :** రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ అంతర్గత కలహాలతో - చీలికలతో - సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పూటకొక - మాట, ప్రాంతానికొక - పాలసీ పేరుతో అవకాశవాదం పరాకాష్టకు చేరుకుంది. కాంగ్రెస్‌పార్టీ బడుగుబలహీన వర్గాలపార్టీ అని, టిడిపి బీసిల పార్టీఅని ప్రచారం చేసుకుంటున్నాయి. కాని ఏనాడు బిసిలకు - బడుగులకు ముఖ్యమంత్రిపదవులిచ్చిన పాపానపోలేదు. కనీసం వారికివ్వాల్సిన ఎమ్మెల్యే, ఎంపీ సీట్లనయినా కేటాయించలేదు. ఎన్నికలకు ముందు బీసీలకు వందసీట్లను ఇస్తామని ప్రకటించి మోసంచేసిన ఘనమైన చరిత్ర ఈ పార్టీలదే. ఈ రెండుపార్టీల పాలనలో అధికారాన్ని అడ్డంపెట్టుకొన్న కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు - అధికారుల ఆస్తులు కోటానుకోట్లకు పెరిగిపోయాయి. ఇదే అవినీతి డబ్బుద్వారా ఓటర్లను కొనుగోలుచేయటానికి నియోజక వర్గాల్లో వందల - వేల దళారీలను నియమించుకొని ఓటును అమ్ముడు సరుకుగా మార్చివేసారు. ఒక్కమాటలో చెప్పాలంటే రాజ్యాధికారం ద్వారా ప్రభుత్వసంపదను - వనరులను - ఖజానాను ఏ విధంగా లూటీ చేయాలో, తమ బంధువులకు - అనుచరులకు - కోటానుకోట్ల ఆస్తులను ఎలా కట్టబెట్టాలో ఈ పార్టీల ప్రభుత్వాలు ఆచరణలో చేసి చూపించాయి.

**రెండు పార్టీల గుత్తాధిపత్యం అంతం కానుంది :** టిడిపి నుండి కెసిఆర్ - నాగం జనార్ధన్ రెడ్డిలు, కాంగ్రెస్ నుండి జగన్‌లు చీలిపోయి కొత్తపార్టీలను పెట్టడంతో, ఓట్లు చీలిపోవటంతో ఈ రెండు పార్టీల గుత్తాధిపత్యం అంతమయ్యే పరిస్థితి యేర్పడింది. తెలంగాణ- సమైక్యాంధ్ర ఉద్యమాల ఫలితంగా టిడీపి ప్రాంతీయపార్టీ స్థాయినుండి ఉప-ప్రాంతీయ పార్టీగా దిగజారిపోగా, కాంగ్రెస్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడి అయ్యింది. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టికి 50-60 సీట్లను గెలిచే పరిస్థితి లేదు. ఇది బడుగు బలహీనవర్గాలకు శుభపరిణామం.

**గెలుపు ఓటములను నిర్ణయించే శక్తిగా రాజ్యాధికార పార్టీ :** రాజ్యాధికార పార్టీ రాజకీయరంగ ప్రవేశంతో ఈ రెండు పార్టీల ఓట్లు మరింతగా చీలటమేకాకుండా నియోజకవర్గాలలో గెలుపు - ఓటమిలను నిర్ణయించే శక్తిగా అవతరించనున్నది. గతంతో పోలిస్తే బడుగులలో రాజకీయచైతన్యం బాగా పెరిగింది. తమ మిత్రులెవరో - తమ శత్రులెవరో తెలుసుకోగలుగుతున్నారు. తమకంటూ ఒక రాజకీయపార్టీ కావాలని ఎదురుచూస్తున్నారు. బీసి, ఎస్సి, ఎస్టి తదితరసంఘాలు ఎన్ని ఉన్నప్పటికీ తామందరికీ ఉమ్మడిపార్టీగా రాజ్యాదికారపార్టీయేనని గుర్తించేవిధంగా ఉద్యమకార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. అన్నిపార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న ఈసమయంలో రాజ్యాధికారపార్టీని ఆదరించి ఒక ఓటు - ఒక నోటును ఇవ్వటం ద్వారా ఒక చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించదానికి అన్నివర్గాలవారు కలిసిరావాలని పిలుపునిస్తున్నాం.


**సామాజిక పరివర్తనా కార్యక్రమం :** 1. కులవ్యవస్థ ఆధిపత్యాలను - అణచివేతలను - వివక్షతలను అంతమొందించటం. 2. కుల వృత్తుల ఆధునీకరణకు, అభివృద్ధికి ఉద్యమించడం. 3. స్వాతంత్ర్య ఫలాలను - అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాల వారికి పంపిణీ చేయటం. 4. గ్లోబలైజేషన్ ఫలాలను బడుగు బలహీనవర్గాలకు అందించటం. 5. ఆత్మగౌరవంతో ఓటు వేయించడం ద్వారా దళారి - డబ్బురాజకీయాలను ఓడించటం.

**రాజకీయ - ఆర్థిక పరివర్తన కార్యక్రమం :** అన్ని వర్గాలకు, కులాలకు జనాభాప్రాతిపదికన రాజ్యాధికారాన్ని అందించటం. 2. భూమి - విద్య - ఉద్యోగ - పారిశ్రామిక - వ్యాపార - బడ్జెట్ - కాంట్రాక్ట్ - కంప్యూటర్ రంగాలలో భాగస్వామ్యాన్ని కల్పించటం. 3. ప్రజాప్రాతినిధ్య - పారదర్శక పరిపాలనను అందించటం. 4. బీసిలకు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్లను కల్పించటం. 5. రాజ్యాధికార సాధన ద్వారా ఆర్థిక - సామాజిక - సాంస్కృతిక రంగాలలో సమానత్వాన్ని సాధించటం.

**బి.సి.లు, కాపులు, ముస్లింలు, రాజకీయ బానిసలుగా కొనసాగాల్సిందేనా ?**

# బడుగు, బలహీన వర్గాలను పాలకులుగా చేయడమే మా అంతిమ లక్ష్యం...

రాబోయే స్థానిక - అసెంబ్లీ ఎన్నికలలో రాజ్యాధికారపార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుంది. భావసారూప్యత గల పార్టీలతో - సంఘాలతో కలిసి ఉద్యమకార్యక్రమాలను కొనసాగిస్తుంది. డా.బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా పరిపాలన సౌలభ్యం కోసం చిన్నరాష్ట్రాలను ఏర్పాటుచేయాలి. భారతదేశం విశాలమైనది 50 రాష్ట్రాలు ఏర్పడిన అభ్యంతరం లేదు. 2012 ఫిబ్రవరీలో హైద్రాబాదులో రాజ్యాధికారపార్టీ ప్లీనరీ సమావేశం జరుగుతుంది. ఈలోగా మండల-జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీల నిర్మాణం, సభ్యత్వం పూర్తి చేయబడుతుంది.




2009 నాటి ఎన్నికలలో చంద్రబాబు బి.సి.లకు 100 అసెంబ్లీ సీట్లు ఇస్తానని వాగ్దానాన్ని చేసి తాను ఇచ్చిన మాటను తానే తుంగలో తొక్కి బి.సి.లకు కేవలం 53 సీట్లను అలాగే కాంగ్రెస్ 68 సీట్లనే కేటాయించడం ద్వారా మోసం చేసారు. అన్ని రాజకీయ పార్టీలు బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా, కార్యకర్తలుగా, జెండాలు మోసేవారుగా వాడుకుంటున్నారు. ఒకటి-రెండు అగ్రకులాలకు టిక్కెట్లను పంపిణీ చేయడం, అధికారాన్ని కట్టబెట్టడం, మంత్రిపదవులను, నామినేటెడ్ పదవులను, భూములను, కాంట్రాక్ట్‌లను దారాదత్తం చేయడం అనేది సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది...

**ఉద్యమకారుల స్ఫూర్తి :** వీరబ్రహ్మేంద్రస్వామి, విశ్వబ్రాహ్మిణ, దూదేకుల సిద్ధయ్య, యోగి వేమన్న, సర్దార్ పాపన్నగౌడ్, నాయకి కుమ్మరిమొల్ల, గాడ్గె బాబా (రజక), బ్రహ్మనాయుడు, దొమ్మేటి వెంకటరెడ్డి (శెట్టిబలిజ), సత్యలింగనాయకర్ (మత్స్యకార), కృష్ణస్వామి ముదిరాజ్, కొమరం భీమ్ (గిరిజన), నవాబ్ మోహిసిన్-ఉల్-ముల్క్, హెచ్.హెచ్. అగాఖాన్, రఘుపతివెంకటరత్నం నాయుడు, కె.వి. రెడ్డినాయుడు (తెలగ - బలిజ), త్రిపురనేని రామస్వామి చౌదరి, మునుస్వామినాయుడు (కమ్మ), కట్టమంచి రామలింగారెడ్డి, కడప కోటిరెడ్డి, అట్లూరి లక్ష్మీనరసింహం (కోమటి), అన్నాదురై (చేనేత), కర్పూరి ఠాకూర్ (నాయిబ్రాహ్మణ), బిపి మండల్ (యాదవ్), చౌదరిబ్రహ్మప్రకాష్‌యాదవ్, భాగ్యరెడ్డివర్మ, కుసుమధర్మన్న (ఎస్సి), అయ్యదేవర కాలేశ్వర్ రావ్ (బ్రాహ్మణ), దొడ్డికొమరయ్య (యాదవ్), చాకలిఅయిలమ్మ, ప్రగడకోటయ్య (చేనేత), పూలన్‌దేవి (మత్స్యకార), సర్దార్‌గౌతు లచ్చన్న (శ్రీశైన) లాంటి ఉద్యమకారుల స్ఫూర్తిని రాజ్యాధికారపార్టీ కొనసాగిస్తుంది.

**ఉద్యమకారుల ఆలోచనా విధానం :** మహాత్మజ్యోతిరావ్‌పూలే, సాహుమహరాజ్, నారాయణగురు, హరిచంద్ - గురుచంద్‌ఠాకూర్ (ఎస్సి), సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్, బిరసాముండా (గిరిజన), గోపాల్‌హరిదేశ్‌ముఖ్ (బ్రాహ్మణ), డా. బి.ఆర్. అంబేద్కర్, పెరియార్, డా. రామ్మనోహర్ లోహియా (కోమటి) కాన్సిరాంల ఆలోచనా విధానాన్ని కొనసాగిస్తుంది.

**అడహక్ స్టీరింగ్ కమిటీ :** వద్దేఅంజనేయులు, ఎమ్.డి. కలంధర్, ఆర్.ఎల్. స్వామినాయక్ (ఎస్టి), చిక్కలూరి భాస్కర్, తిమోతి శ్రీరామ్ (ఎస్సి), (అనంతపురం), ఎస్.ఎ అబ్దుల్‌ఖాదర్, తుమ్మల శేఖర్‌గౌడ్ (చిత్తూర్), కె. సుధాకర్‌రాజు (కర్నూలు), చిర్లు పుల్లయ్య యాదవ్, టి.రామయ్య, ఎన్.భూపతి (కడప), మల్లెపూడి సదాఅమర్‌కుమార్ (కాపు), నామాలవెంకటపద్మావతి, ఎల్లే చేతన్ (ఎస్సి), దేవుళ్ళగణపతిరావు (కమ్మ), నామాల సత్యనారాయణ(తూర్పుగోదావరి), కొడవటిగంటి నర్సింహాచార్యులు (బ్రాహ్మణ), గట్టిమ మాణిక్యాలరావు (కాపు), బొడ్డేపల్లిఅప్పారావు (పశ్చిమగోదావరి), గంటా పాపారావు, కర్రిసోమేశ్వర్‌రావు (కాపు), బీశెట్టి ఉమామహేశ్వర్‌రావు (విశాఖ), బదే గౌరీశ్వరి, లక్ష్మీనారాయణ(శ్రీకాకుళం), లామ్ జయబాబు (ఎస్సి), వీరంకి అయ్యన్నబాబు, కందగట్ల శ్రీనివాస్‌రావు, గుజ్జారి అమర్‌బాబు, పంగా రవీంద్రకుమార్, పెందెల్ల సూరిబాబు (కాపు) (కృష్ణాజిల్లా), కొమ్మనబోయిన లక్ష్మయ్యయాదవ్, యస్.కె. జలీల్ (గుంటూరు జిల్లా), మూడపల్లిసాయికుమార్ (నిజామాబాద్), బూర్లధనుంజయ్ (కరీంనగర్), కావలి ప్రశాంత్‌యాదవ్ (మహబూబ్‌నగర్), నక్క ఉమేష్‌యాదవ్, నారగోని ప్రవీణ్‌కుమార్ గౌడ్ (రంగారెడ్డి), నక్కల నాగరాజుయాదవ్ (నెల్లూర్), కె.బాలరాజ్ గౌడ్, చింతల శ్రీనివాస్‌ముదిరాజ్(మెదక్), కోలా ఎల్లయ్యముదిరాజ్, నరాల సత్యనారాయణ, ఎస్.కె. దస్తగిరి (ఖమ్మం), ఎలుగు సుధాకర్, సుదర్శన్ భారత్, వేల్పుల భిక్షపతి (వరంగల్ జిల్లా), వీరమల్ల నరసింహ గౌడ్, లక్ష్మీనరసరాజు, చిలువేరు నరసింహారావు, ఎర్రమల్ల రాములు (నల్గొండ), అమ్ముల భాస్కర్ (ఆదిలాబాద్), కావలి ప్రశాంత్ యాదవ్, బోరింగు శ్రీనివాస్ (మహబూబ్‌నగర్)

**వి.జి.ఆర్. నారగోని** (వ్యవస్థాపక రాష్ట్రఅధ్యక్షులు)
9440464445

**ఎస్. పద్మనాగేశ్వర్‌రావు** (రిటైర్డ్ డీఎస్పి)
రాష్ట్ర ప్రధానకార్యదర్శి, 9849596330

3-5-839/6, 402-B, 4th Floor, L.R. Plaza, Hyderguda, Beside Petrol Bunk, Hyderabad-500 029

**ఓటు ద్వారా దళారి - డబ్బు రాజకీయాలను ఓడించండి...**